బుధవారం, తెలంగాణ
10 సెప్టెంబర్ 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## ఫైర్ స్టేషన్‌కు పనులు ప్రారంభం



**అల్వాల్, సెప్టెంబర్ 9 (నినాదం):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పక్కన నగల స్థలములో ఫైర్ స్టేషన్ కు కేటాయించిన భూమి యూత్ అసోసియేషన్ కు మాట్లాడి న చెందినదిగా గుర్తించి వారి నాయకులతో మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. స్థానిక కాంగ్రెస్ నాయకులు యూత్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పి జనార్దన్ రెడ్డి ఉన్నప్పుడు 1100 గజాలు స్థలము యూత్ అసోసియేషన్ కు కేటాయించారనీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవ తీసుకొని ఫైర్ స్టేషన్ కోసం భూమి కేటాయించాలని వారితో మాట్లాడారు తదనంతరము వారు సామరస్యంగా ఒప్పుకొని ఫైర్ స్టేషన్ అల్వాల్ పట్టణానికి అవసరమని భావించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో రాములు, డిప్యూటీ ఎంఆర్ఓ పృథ్వీ,కాంగ్రెస్ నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి, పరంకుశ మాధవ్, సూర్య ప్రకాష్ ,అశోక్, సి వై రాజు, లక్ష్మణ్, సురేష్, సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు

## నాయీ బ్రాహ్మణ సేవా సంఘానికి స్థలం కేటాయింపునకు కృషి చేయాలి



**అల్వాల్, సెప్టెంబర్ 9 (నినాదం):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నేరేడుమెట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వాసులు తమ సమస్యల తో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులవృత్తి వాసులకు స్థలం కేటాయించాలని, 250 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీని పునరుద్ధరించాలని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రేషన్ కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, హెల్త్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేశారు.నాయి బ్రాహ్మణ వాసుల వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, నేరేడ్మెట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అంతయ్య, సభ్యులు శ్రీనివాసులు, మహదేవ్, రవీందర్, శ్రీనివాసు, సాయిబాబా, రాజు, సాయినాథ్, ముత్యాలు, భూమయ్య, యాదగిరి, సతీష్, నరసింహ, వినోద్ కుమార్, నిరంజన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు


• మెతుకు ఆనంద్



**వికారాబాద్, సెప్టెంబర్ 9(నినాదం ):** గ్రూప్ వన్ పరీక్షల కేసులో మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని టి జి పి ఎస్ సి ని హైకోర్టు ఆదేశించడంతో నిరుద్యోగ యువతకు న్యాయం జరిగిందని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నో అవకతవకలతో పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిదని అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి కె సి ఆర్ మీద, బి ఆర్ ఎస్ పార్టీ మీద విమర్శలు చేయడం పైన ఉన్న శ్రద్ధ కొంచమైనా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి నిర్వహించాల్సిన పరీక్షల పైన పెడితే బాగుంటుందని అన్నారు. ఇకనైనా విద్యార్థులకు, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పి, హైకోర్టు ఆదేశాల ప్రకారం ఇచ్చిన గడువు లోపు రీవాల్యుయేషన్ లేదా రీమెయిన్స్ పరీక్ష నిర్వహించి, విద్యార్థుల గందరగోళానికి తెరదించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజాసేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి

### మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్



**జవహర్ నగర్, సెప్టెంబర్ 9 (నినాదం):** ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఆత్మవిశ్వాసం లభిస్తుందని తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పుష్కలంగా ఉండాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య కోరారు. ఈ మేరకు జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య కుటుంబ సమేతంగా మల్లారెడ్డిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జవహర్ నగర్ అభివృద్ధిలో మల్లారెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారని 58, 59వ జీవో ద్వారా పేదలకు యాజమాన్య హక్కులు కల్పించారని మిషన్ భగీరథతో ప్రజల దాహార్తిని తీర్చాడని అన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కార్పొరేటర్



**నాచారం, సెప్టెంబర్ 9 (నినాదం) :** వామ్ గ్లోబల్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నాచారంలోని వెస్లీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను, బిస్కెట్స్ తో పాటు మహిళా సిబ్బందికి చీరలను అందించారు. పుస్తకాలు పెన్నులను సింగరికొండ నరసింహ గుప్తా అందించగా టంగుటూరి రామకృష్ణ మహిళలకు చీరలను అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న వాం గ్లోబల్ సీనియర్ సిటిజన్స్ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల సిబ్బంది ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు సహకారం అందిస్తామని సీనియర్ సిటిజన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ బండల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బొగ్గారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి

• సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్




**పాలేరు, సెప్టెంబర్.9.(నినాదం):** నేలకొండపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీ పోటీలో ఉంటుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బాను ప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం సిపిఐ మండల కౌన్సిల్ ముఖ్య కార్యకర్తల సమావేశం కర్నాటి కృష్ణయ్య భవనం నందు కామ్రేడ్ బాగం నరసింహారావు అధ్యక్షులుగా నిర్వ హించారు.ఈ సందర్భంగా అయినా,మాట్లాడారు.కార్మిక కర్షక కష్టజీవుల పక్షాన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల పక్షాన పోరాడేది ఎర్రజెండా అని అన్నారు.అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులు తగు రీతిలో సమాయత్తం కావలని కోరారు.జిల్లా పార్టీ నిర్ణయం మేరకు పొత్తులు ఉంటాయని తెలిపారు.బీసీ రిజర్వేషన్ రాకుండా తమ రాజకీయ అవకాశవాదంతో కేంద్ర ప్రభుత్వం వెనక ఆడుతుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభు త్వం బీసీ రిజర్వేషన్లకు శాసనసభలో బిల్లు ఆమోదించిన రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలతో వాడుకుంటూ బిల్లు ఆమోదం కాకుండా అడ్డు కుంటుందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసిగోష్ నివేదిక బిఆర్ఎస్ అవినీతిని చర్యలు తీసుకునే అవకాశం ఉన్న మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించాల్సిన విషయం అని అన్నారు.రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని లాలూచీ రాజకీయాలను మానుకోవాలని.రాష్ట్రానికి సరిపడా యూరియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు మండల సహాయ కార్య దర్శులు మల్లెబోయిన ఉపేందర్ మాళ్లోతు అయోధ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మండల నాయకులు పాలపాటి ఆశోక్ చావా గణపతి రాయల మాధవ్ రావు పొలంపల్లి నారయణ ఆలేటి మహేష్ మేకల పుల్లయ్య కుంచం బిక్షం బాలిన కృష్ణంరాజు ఆనంతు పుల్లయ్య పాలకుర్తి తిరపతిరావు కాశయ్య,బాలిన నారయణ చిలివేరు రేణుబాబు వల్లాల కృష్ణ బాలేబోయిన వేంకన్న చేన్నబోయిన మల్లయ్య తమ్మిశెట్టి మమతా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాల రక్షణ కోసం ప్రెస్‌క్లబ్ కృషి





• ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
• మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్‌క్లబ్ ఆవిర్భావ సమావేశంలో నాయకులు

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్9, (నినాదం):** సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని ప్రజల కోసం మార్పు కోసం పని చేస్తూ జర్నలిస్టు తమ రక్షణ సంక్షేమ సమస్యల పట్ల కూడ జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు జర్నలిస్టులు నాయకులు పేర్కొన్నారు. మంగళ వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ ఆవిర్భావ సమావేశం జరిగింది. కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు సెంచరీ భవన్ లో సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటుతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పబ్బు మల్లేష్ గౌడ్ (నినాదం), ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్ కుమార్ (మెట్రో ఈవినింగ్) ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. రియాజ్( సిటీ టైమ్స్), గార్లపాటి శ్రీనివాస్ (ప్రజాతంత్ర), ఎన్. శ్రీనివాస్ రెడ్డి,(ఇండియన్ క్రానికల్) కదారి శ్రీనివాస్,(జయబేరి), కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, (ప్రభ న్యూస్) సంయుక్త కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, (నేషనల్ ఎక్స్ ప్రెస్) గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకట్, కీర్తి శీనువాస్, మెరుగు విష్ణుమోహన్, ఎస్. మోహన్ రెడ్డి, యాట రాజు, కె. సైదులు, ఎం. చిత్తారి, సురేష్ సాగర్, సింగం రాజు, పాండు గౌడ్, వెంకటాపురం రవి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది



• జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**కొడంగల్, సెప్టెంబర్,09(నినాదం):** నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎస్. రాజేష్ రెడ్డి అన్నారు. బొంరాస్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ,తరగతి గది నాలుగు గోడల మధ్యలో విద్యార్థులతో మమేకమవుతూ రేపటి భావి తరాలకు కావలసిన జ్ఞాన సంపదలను ధారపోస్తూ, విద్యార్థులను వివేకవంతులుగా తీర్చిదిద్దుతూ,ఉద్యోగులుగా, సైంటిస్టులుగా,పాలకులుగా,మేలైన ఆటగాళ్ళుగా, గాయకులుగా, నటులుగా,సాహిత్య కారులుగా, సంగీత విద్వాంసులు గి ఇలా వివిధ కోణాల్లో ఎంతోమంది బాధ్యతలు నిర్వహించే విధంగా విద్యార్థులను మలిచిన ఖ్యాతి ఉపాధ్యాయులదేనని అన్నారు. ఎవరెన్ని విధాలుగా వృత్తి నిర్వహించిన అందులో ప్రథమ స్థానం ఉపాధ్యాయులదే అన్నారు. ఉపాధ్యాయులు లేకపోతే రేపటి తరం ఆగమ్యగోచరం అని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు చూపిన బాటలో నడిచిన విద్యార్థులే నేడు ఉన్నత స్థానాల్లో నిలిచారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.హరిలాల్, ఉపాధ్యాయులు గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్, అనిల్, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములు గౌడ్, జిల్లా నాయకులు రాంచంద్రారెడ్డి,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 12 నుండి పోలియో చుక్కలు

• జిల్లా వైద్య శాఖ అధికారి ఉమా గౌరీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంవర్9,(నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్ సి), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూ పిహెచ్ సి ) వైద్యాధికారులు సూపర్వైజర్ లతో సమావేశం నిర్వహించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఉమా గౌరి మాట్లాడుతూ పోలియో సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే (ఎస్ ఎన్ ఐ డి ) అక్టోబర్ 12న జరగనున్నట్లు తెలిపారు. సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ, నవజాత శిశువులు సహా, బైవాలెంట్ ఒరల్ పోలియో వ్యాక్సిన్ (బి ఓ పివి) రెండు చుక్కలు వేయబడతాయని వివరించారు. అక్టోబర్ 12న బూత్ డే యాక్టివిటీ కింద పోలియో బూత్‌లు ఏర్పాటు చేయబడతాయి. అనంతరం అక్టోబర్ 13 నుండి 15 వరకు ఇంటి-ఇంటి పోలియో కార్యక్రమం కొనసాగుతుంది. ప్రయాణిస్తున్న వారికి సులభంగా పోలియో చుక్కలు అందించేందుకు బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బూత్‌లు కూడా ఏర్పాటు చేయబడతాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య సిబ్బందికి ఆమె సూచిస్తూ, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) స్క్రీనింగ్ ఫాలోఅప్‌ను సకాలంలో పూర్తి చేయాలని, అలాగే టిబి స్క్రీనింగ్ చేసి లబ్ధిదారుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను పోలియో చుక్కల కోసం సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, టోల్ గేట్లు, ప్రధాన మార్కెట్ ప్రదేశాలు వంటి అందుబాటులో ఉన్న కేంద్రాలకు తప్పక తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డా. గీత, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. మల్లీశ్వరి, డా. కౌశిక్, డా. మురారి పాల్గొన్నారు.

### అన్యాయం అంతరించడమే
## కాళోజీ అభిమతం
### రవీందర్ గౌడ్ టివివి రాష్ట్ర కార్యదర్శి




**కొడంగల్, సెప్టెంబర్,09(నినాదం)** ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయం అంతరించడమే కాళోజీ అభిమతం అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు.కాళోజీ జయంతి సందర్భంగా మంగళవారం దుద్యాల జిల్లా పరిషత్ పాఠశాల లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ బతికున్నంత కాలం తెలంగాణ భాష యాస లను ఆకలింపు చేసుకుని కళాన్ని, గళాన్ని విప్పుతూ ఆంధ్రుల అరాచకాలను ఎండగడుతూ, తెలంగాణ సమాజాన్ని తట్టి లేపారని గుర్తుచేశారు. అన్యాయాన్ని ఎదిరించిన వాడు తన ఆత్మ బంధువని,ఆకలి కడుపులతో అల్లాడిన సమాజంలో జరిగిన గొడవను తన గొడవగా వర్ణించి అనేక రచనలు చేసిన అక్షర యోధుడు అన్నారు.అవినీతి అన్యాయం ఎక్కడున్నా కాళోజీ సహించలేదన్నారు. తప్పు ఎవడు చేసిన శిక్ష పడాల్సిందే అని చాటిన స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. ఈకార్యక్రమంలో దుద్యాల ఎంఈఓ విజయరామారావు, తెలుగు భాషోపాధ్యాయులు సుధాకర్ రావు, మల్లప్ప, అభయ కుమార్, శ్రీరాములు, శ్రీనివాస్, రవి నాయక్, ముకుంద రెడ్డి, రమేష్, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జీడిమెట్ల పారిశ్రామిక వాడలో
## తనిఖీలు నిర్వహించాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం):** మొన్నచర్ల పల్లిలో కోట్ల విలువైన మత్తు పదార్థాలను తయారు చేస్తున్న వాగ్దేవి పరిశ్రమంలో గుట్టుచప్పుడు కాకుండా మత్తు పదార్థాలను తయారు చేయడం వెనకాల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని సిపిఐ నేతలు తెలిపారు. వెంటనే మేడ్చల్ జిల్లాలో ఉన్న జీడిమెట్ల, చర్లపల్లి, నాచారం, బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో( పి బి సి) పరిశ్రమల అధికారులు ప్రతి రెండు నెలలకోసారి తనిఖీలు నిర్వహించి మత్తు పదార్థాల తయారీని నిరోధించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఉమా మహేష్ నేడు షాపూర్ నగర్ హమాలీ అడ్డ వద్ద కార్మికులతో కలిసి అధికారులను పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. పరిశ్రమల అధికారులు ఘటనలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే కానీ ఆయా పరిశ్రమల్లో ఏమీ ఉత్పత్తి అవుతున్నది, ఎంత మంది కార్మికులు ఉంటున్నారు, వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని, వాటిపై దృష్టి పెట్టట్లేదని అధికారులు కేవలం యజమానులకు తొత్తులుగా వ్యవహరిస్తూ కార్మికులు, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని . ఒకవేళ అధికారులు ఎలాంటి పని చేయకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోనే ప్రతి పరిశ్రమ తిరిగి అక్కడ జరుగుతున్న ఉత్పత్తులను స్వయంగా తెలుసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, సిపిఐ నాయకులు సుంకిరెడ్డి, శ్రీనివాస్,బుచ్చిరెడ్డి,అయ్యారం,హేమారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

**పఠాన్ చెరు, సెప్టెంబర్. 09(నినాదం):** గురువులు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే నిజమైన శిల్పులని, వారి సేవ సమాజానికి అమూల్యమైనవని ముఖ్య అతిథి లయన్ ఇ. వి. రమణ అన్నారు. డా. సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవము సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ అమీన్ పూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమములో ముఖ్య అతిథి రీజియన్ చైర్మన్ ఇ వి. రమణ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు కే. నాగరాజు అధ్యక్షతన ప్రోగ్రామ్మింగ్ చైర్మన్స్ లయన్స్ పట్నం సురేందర్, మంగళపర్తి రామక్రిష్ణ ప్రసాద్ ల సౌజన్యముతో బృందావన్ టీచర్స్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు 12 గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమములో క్లబ్ కార్యదర్శి కే. సిద్దిరాములు, కోశాధికారి కరుణాకర్ రెడ్డి సభ్యులు లయన్స్ పి. రామనర్సింహా రెడ్డి, వెంకటేశం, రమేష్, రమాకాంత్, నాగభూషణం, లింగం, రాజేందర్, సోమకృష్ణ, మహేందర్ రెడ్డి, వెంకటరమణ, రమణాచార్యులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
10 సెప్టెంబర్
2025




# యూరియా పాపం అంతా బీజేపీ దే

**బండి సంజయ్, కిషన్ రెడ్డి బేషరత్ గా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలి**

**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**




**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం) :** తెలంగాణ రాష్ట్రానికి యూరియా అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు వివక్ష చూపుతున్నారని విమర్శిస్తూనేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణకి కేంద్రం కేటాయించిన యూరియా 9.8 లక్షల టన్నులు, మళ్లీ మాట మార్చి ఇస్తానన్న యూరియా 8.3 లక్షల టన్నులు అదే కేంద్రం చివరికి తెలంగాణ రైతాంగానికి పంపిణీ చేసిన యూరియా ఐదు పాయింట్ 32 లక్షల టన్నులు అంటే దీని అర్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్రతో బిజెపి బిఆర్ఎస్ ఆడుతున్న కుట్ర లో భాగంగా రైతన్నలతో నాయకులే ధర్నాలు చేపిస్తున్నారు. అదేవిధంగా మీ ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన మాట ప్రకారం 2022లో మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిస్థాయిలో ఎరువుల ఉత్పత్తి దేశంలోనే చేస్తామని చెప్పిన ప్రధానీ మోడీ 2025లో ఎందుకు యూరియా కొరతను సృష్టించా రో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం ఇవ్వాలన్నారు. రామగుండంలో ఎరువుల ఉత్పత్తి చేసినట్లయితే తెలంగాణకి కావలసిన యూరియా మొత్తం ఉత్పత్తి ఇక్కడే జరిగేది కానీ కుట్రలో భాగంగా ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకత రావాలనే ఒకే ఒక కారణంతో తెలంగాణలో యూరియా కొరత బీజేపీ నాయకులు, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒక కార్యకర్తలుగా మేము ఏమంటున్నామంటే రైతన్నలరా అధైర్య పడకండి మీతో కలిసి మీమొస్తాం తక్షణమే యూరియా కొరత తీర్చకపోతే కేంద్రమంత్రి బండి సంజయ్ క్యాంప్ ఆఫీస్ తో పాటు బిజెపి నాయకుల ఇల్లు ముట్టడిస్తామని వారి ఇంటి ముందు ధర్నా చేస్తామని కథలు రావాలని పిలుపునిస్తున్నాం... గతంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో ఎందుకు యూరియా కొడతారా లేదో కేంద్ర ప్రభుత్వం చెప్పాలన్నారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, , నాయకులు కుంభాల రాజకుమార్ నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు సాయిరి దేవన్న వరాహల చారి గుండా మల్లేష్ వంగల విద్యాసాగర్ టేల భూమన్న కోల రమేష్ బండిపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉద్యోగికి ఘన సన్మానం

**గోపగోని రాజన్న సేవలు అభినందనీయం**

**ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం) :** ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా 19 సంవత్సరాలు పని చేసిన గోపగోని రాజన్న కు కార్యనిర్వాహన అధికారిగా ప్రమోషన్ వచ్చి బదిలీపై వెళ్లగా వారిని మంగళవారం ఘనంగా సన్మానించినట్లు ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. 19 సంవత్సరా లుగా ఇల్లంతకుంటలో విధులు నిర్వహించిన రాజన్న అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఆ శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో ఆయనకు ప్రమోషన్ రావడం అభినందనీయమని వారు కొనియాడారు. ఇల్లంతకుంట నుండి బదిలీపై వెళ్లి ప్రస్తుతం కరీంనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో సిరిసిల్ల లోని పోచమ్మ గుడి ఈవోగా ప్రమోషన్ రావడం శుభసూచకమని వారు అన్నారు. ప్రమోషన్ వచ్చిన తర్వాత మొదటిసారి ఇల్లంతకుం ట గుడికి వచ్చిన ఈవో రాజన్న ని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు దేవస్థానంలో పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో తెలంగాణా బాషా దినోత్సవం



**జమ్మికుంట సెప్టెంబర్ 9 (నినాదం) :** హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ప్రముఖ కవి,తెలంగాణా ఉద్యమనేత, తెలంగాణ బాషకొరకు,అస్తిత్వం కొరకు పోరాడిన గొప్ప మేధావి శ్రీ.కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగినాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు కాలేజీ నారాయణా రావు చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించుకుని ...మాట్లాడుతూ కాళోజీ మహారాష్ట్ర లో జన్మించినప్పటికీ ,మన తెలంగాణా రాష్ట్రములో స్థిరపడి పోయారు, ఇక్కడి వాతావరణముకు,ఇక్కడి భాష , యాసకు,హక్కుల కొరకు తనదైన శైలిలో రచన రూపంలో రాష్ట్ర ప్రజలను ఎప్పటికప్పుడు తేజోవంతులుగా మార్చారు,అంతే కాకుండా నిజాం వ్యతిరేక విధానాలను,పెత్తందారి తనాన్ని ఎదుర్కోవడానికి యువతను మేల్కొలిపినారు, ప్రశ్నించే తత్వం ఉండాలి,నీతి నిజాయితీ గల ప్రభుత్వం,రాజకీయం,ప్రజల్లో సహాయసహకారాలు ఉండాలి అంటూ లినా గొడవలి పుస్తక రచన తో తెలంగాణా యాసతో చక్కని కవితలు,పద్యాలు ,రచనలు చేసి,తెలంగాణా భాషను కాపాడుకోవాలి అని తన పుస్తక రచనల్లో తెలిపారు.మనుష్యులలో స్వార్థం వీడి స్నేహభావం ఉండి,తెలంగాణ రాష్ట్ర భాషను కాపాడుకోవాలి అని ఎప్పటికీ తపనపడిన సాధారణ కవి అని విద్యార్థులనుదేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు బాషో పాదయ్యులు జి.తులసీ దాసు మాట్లాడుతూ సెప్టెంబర్ 9 అంటే కేవలం తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవమే మాత్రమే కాదు గొప్ప మేధావి కాళోజీ పుట్టిన రోజు కావున,రాబోవు తరం అయిన మీరు ఎప్పటికప్పుడు గతించిన తెలుగు కవుల గురించి చదువుతూ,తెలంగాణా యాసను,భాషను కాపాడుకోవాలి అని తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రసాద్,సుగుణ, వాసుదేవా రావు,విజేదర్ రెడ్డి,రాజేశం,మల్లారెడ్డి,మిగతా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# యుఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (నినాదం) :** సెప్టెంబర్15, 16 తేదీలలో హనుమకొండ లో జరిగే భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఐ ఎస్ ఎఫ్)జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు దేవరపల్లి మండలం ముల్కనూరులోని ఎస్ఆర్టి కళాశాలలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మనోజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత చదువులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా డీఈవో ఎంఈఓ కాంట్రాక్టు లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయని కూలిపోయే దశలో ఉన్న హాస్టల్లో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలో వసతులు సరిగా లేక త్రాగునీరు మూత్రశాలలు లేక ఆట వస్తువులు పూర్తిస్థాయి ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 15 16 తేదీలలో జిల్లా మహాసభలు హనుమకొండ పట్టణంలో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయడం కొరకు విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు అందరు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మనోజ్ రమేష్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల భారం తగ్గింపు పై బీజేపీ శ్రేణుల సంబురాలు

**ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**

**జీఎస్టీ పన్నుల తగ్గింపు నిర్ణయం సంచలనం... చారిత్రాత్మకం**

**మాజీ మేయర్ బిజెపి నాయకులు వై సునీల్ రావు**



**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం) :** నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు మంగళవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ,ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి నాయకులు మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. జీఎస్టీ పై కేంద్ర ప్రభుత్వం సంచలన చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యంగా దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా, బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని , పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని , పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ఇంటి కి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5 శాతం కి తగ్గించడం శుభపరిణామం అన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనం లభించనుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుందనన్నారు. రాబోయే దసరా దీపావళి పండుగకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని , హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదనీ, పరిశ్రమలు కుదేలవుతున్నాయనీ, , రైతులు%-%ఉద్యోగులు నిరాశ చెందుతున్నారనీ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ లు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, జోన్ కన్వీనర్ లు,రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మోర్చా నాయకులు, జిల్లా మోర్చా నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ లు,బూత్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో

# మెగా హెల్త్ ఎడ్యుకేషన్ క్యాంపు

**రెండు రోజుల కార్యక్రమం విజయవంతం, పాల్గొన్న పోలీస్ ఉన్నత అధికారులు,**

**సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్9,(నినాదం) :** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్ కె ఎస్ సి), పోలీస్ కమిషనరేట్తో కలిసి, చైర్మన్ జి. సుధీర్ బాబు, వైస్ చైర్మన్ పి . సుధాకర్, జీఎం, డివిస్ లాబొరేటరీస్, వారి మార్గదర్శకత్వంలో, సామాజిక అవుట్ రీచ్ కార్యక్రమం లో భాగంగా, రెండు రోజుల మెగా హెల్త్ క్యాంప్ను బొమ్మలరామారం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ జలాల్పూర్లో సెప్టెంబర్ 8, 9, తేదీలలో విజయవంతంగా నిర్వహించింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు పాల్గొనడం విశేషం. ఈ హెల్త్ క్యాంప్కు బసవతారకం హాస్పిటల్ (క్యాన్సర్ స్క్రీనింగ్, అల్ట్రాసౌండ్, మామోగ్రామ్, జనరల్ ఫిజీషియన్స్ గైనకాలజిస్టులతో కన్సల్టేషన్), సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ (కంటి సంబంధిత పూర్తి వైద్య సేవలు), ఎంఏఏ ఈ ఎన్ టి హాస్పిటల్ (చెవి, ముక్కు, గొంతు చికిత్సలు), స్మైల్ గార్డ్ డెంటల్ హాస్పిటల్ (దంత వైద్య సేవలు, మౌత్ క్యాన్సర్ స్క్రీనింగ్), జీనియా హాస్పిటల్ (ఈ సి జి, కార్డియాలజీ సేవలు, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్టులు) వంటి ప్రతిష్టాత్మక ఆసుపత్రులు విశేష సహకారం అందించాయి. ఎస్ఎన్ఐఎస్టి ఎన్ఎస్ఎస్కు చెందిన గ్రూప్ లీడర్ మణివర్ధన్ రెడ్డి నాయకత్వంలో 40 మంది వాలంటీర్లు సమర్పణతో సేవలందించారు. ఈ అవుట్ రీచ్లో భాగంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్ ) తో కలసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (ఎస్ టి ఈ ఎం) విభాగాలపై అవగాహన కల్పించడంతో పాటు, 15 సంవత్సరాలు పైబడిన అక్షరాస్యత లేని మహిళల్లో ప్రాథమిక శాస్త్రీయ జ్ఞానం పెంపొందించే ప్రత్యేక ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ను ఆర్ కె ఎస్ సి ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి రాచకొండ పోలీస్ డిపార్ట్మెంట్కు చెందిన ముఖ్య అతిథులు హాజరై మద్దతు తెలిపారు. వీరిలో భువనగిరి డీసీపీ, (కన్వీనర్ సోషియల్ అవుట్ రీచ్,), భువనగిరి ఏసీపీ కె. రాహుల్ రెడ్డి, భువనగిరి రూరల్ సీఐ ఎన్. చంద్రబాబు, బొమ్మలరామారం ఎస్హెచ్ఓ శ్రీశైలం యాదవ్ ఉన్నారు. ఆర్ కె ఎస్ సి తరఫున జనరల్ సెక్రటరీ రఘువీర్, జాయింట్ సెక్రటరీ సి డి సి డైరెక్టర్ వాసుదేవ్ రావు, చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి పాల్గొన్నారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తరఫున బొమ్మలరామారం ఎంఈఓ డి. రోజారాణి, జెడ్పీహెచ్ఎస్ జలాల్పూర్ హెడ్ మిస్ట్రెస్ పి. నిర్మల జ్యోతి హాజరయ్యారు. ఆరోగ్య సేవలను, విద్యా శక్తివంతీకరణతో కలిపి సమగ్రంగా చేపట్టిన అర్ కె ఎస్ సి ఈ వినూత్న ప్రయత్నం స్థానిక సమాజంపై సార్థకమైన చిరస్థాయిగా నిలిచే ప్రభావాన్ని చూపింది.

# రైతులకు యూరియా సప్లై చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం


**కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా ఇచ్చిన సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం..**

**రాష్ట్రంలో అధికారంలో ఉండి, ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సిగ్గుచేటు..**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 9 (నినాదం) :** గత 11 ఏండ్లుగా ఎప్పుడూ లేని యూరియా కొరత, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కృతిమంగా కొరత సృష్టించి రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని, ఈ వర్షా కాలనికి సంబంధించి గత ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించినా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుగానే యూరియా కొరత ఉందని రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి, కృతిమంగా యూరియా కొరత సృష్టించి, దళారులకు లబ్ధిచేకూరే విధంగా చేసి, కేంద్ర ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పంటల సాగుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి కావలిసిన యూరియా సప్లై చేసిందని తెలిపారు. గతంలోని బఫర్ స్టాక్ 2.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్టాక్ ఉంది. దాంతో పాటు సెప్టెంబర్ వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించిందని, సీజన్ ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 8.30 లక్షల మెట్రిక్ టన్నుల ఇస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారం గత స్టాక్ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పంపించిన స్టాక్ ప్రకారం 8 లక్షల పైగా మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి, కేంద్రం పంపించడం జరిగింది. ఇంకా 80 నుంచి 90 వేల మెట్రిక్ టన్నుల యూరియా రేకులల్లో కేంద్రం నుంచి పంపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకుల నరేంద్ర మోదీ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలో అధికారంలో ఉండి, రైతులకు యూరియా అందించలేమని కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పడం వారి చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. ఒక్క వైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సరిపడా యూరియా ఉందని రైతులు అధైర్యపడవద్దని చెప్పుకుంటే, మరోవైపు హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై బట్ట కాల్చి మీదా ఎయ్యేలే అని రోడ్డు ఎక్కి నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వాలేమని బాహాటంగా చెప్పుతున్నారని హాస్యం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మేము హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వాళ్లమని గర్వంగా చెప్పుకునేలా చేస్తానని చెప్పిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు బాహాటంగా మాకు రైతులకు యూరియా అందించడం చాతనైతలేదని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉండి హుస్నాబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియా సప్లై చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వైఫల్యం చెందారని విమర్శించారు. ఒక్క వైపు హుస్నాబాద్ పట్టణంలో రైతులు పర్టిలైజర్ దుకాణాల వద్ద ఎండలో క్యూలో నిలబడి, తిండి లేకా తిప్పలపడుతుంటే, ఎండకు సోమ్మసిల్లి పోతుంటే, మరోవైపు కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి, వ్యవసాయ మార్కెట్లో చికెన్ కూరతో పరమాన్నాలు తింటూ కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. 45 %నెస్ర%ల యూరియాబస్తా అసలు ధర రూ 2503,రైతు చెల్లించే ధర దాదాపుగా రూ.267, కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 2236, 50 కేజీల %ణూ్రా% బస్తా అసలు ధర రూ 3771,రైతు చెల్లించే ధర దాదాపుగా రూ. 1311, కేంద్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 2422,ఒక పంటకు ఒక ఎకరానికి దాదాపుగా 2 యూరియా , 2 బస్తాలు అవసరం పడ్తయి. కేంద్రం సబ్సిడీ – రూ. 9316,ఒక సంవత్సరానికి రెండు పంటలకు 4 యూరియా , 4 బస్తాలు అక్కర పడతాయి.కేంద్రం సబ్సిడీ – రూ. 18631, ఎరువులకు సంబంధించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 76 వేల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం భరించి, రైతుల కష్టాలను తీర్చి, రైతులకు నరేంద్ర మోదీ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని కోనియాడారు. ఏడాదికి ప్రతి రైతుకి రూ. 6000/- కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతుల్లో గందరగోళం సృష్టించకుండా, యూరియా సప్లై సజావుగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు బొప్పి శెట్టి సాయిరాం, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, నారోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వం యూరియా ఇవ్వడం లేదని బదనం చేయడం కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత కు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే కారణమని నిత్యం మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన పది లక్షల టన్నులు ఉంటే అదనంగా మరో లక్ష టన్నులను కలుపుకొని 11 లక్షల టన్నుల యూరియాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం కు సరఫరా చేసిందని అన్నారు. మండలంలో ఎక్కడ ఏ పెద్ద రైతు ఇబ్బంది పడుతున్నాడో కాంగ్రెస్ నాయకులు చూపాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్ రమేష్ కిషన్ సదానంద సదానంద నిశాంత్ వీరన్న రానా ప్రతాప్ రాజేందర్, అఖిల్ భాస్కర్ నవీన్ రమేష్ ఉదయ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 10 సెప్టెంబర్ 2025


## పేకాడుతున్న వారిని పట్టుకున్న పోలీసులు

### -ఏడుగురుపై కేసు నమోదు



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని గట్ల నర్సింగపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం తో ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజు, సిబ్బంది మధ్యాహ్నం గ్రామ శివారులోకి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులను పట్టుకున్నారు. వారి వద్ద 2000 రూపాయలు లభించగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. వారిని ముల్కనూర్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**చేవెళ్ల సెప్టెంబర్ 09 (నినాదం):** ఒక్క సిరా చుక్కతో ప్రశ్నించే తత్వాన్ని నేర్పించి లక్షల మెదళ్లో కదలికను పుట్టించి చైతన్యపు అగ్ని రవ్వలుగా రగిలించిన ప్రజా కవి కాళోజి నారాయణ రావు అని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నపు రావ్ అన్నారు. తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తెలుగు భాష గొప్పదనం తెలిపే నృత్యాలు ఉపన్యాసాలు అదేవిధంగా వ్యాసరచన పోటీలలో నిర్వహించారు.కాళోజి నారాయణరావు గారి యొక్క భాష పట్టుని తెలుసుకోవడం ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ భాష గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పురెడ్డి తెలుగు ఉపాధ్యాయులు మల్లేష్ శ్రీనివాస్ గౌడ్ ,శివకుమార్ గారు వినోద్ , బాబు గారు అంజినప్ప, స్వప్న , వీణ , షాహిన్, హుర్జహాన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..



## అమృత సత్తయ్య ఎడ్యుకేషన్ సొసైటీలో ఆధ్వర్యంలో బువ్వ బండి



**పఠాన్ చెరు సెప్టెంబర్ 09( నినాదం ):**
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపల్ పరిధిలో అమృత సత్తయ్య ఎడుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బువ్వ బండి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి, డాక్టర్ పసునూరి రవీందర్ ప్రముఖ కవి,రచయిత పాల్గొన్నారు.కార్యక్రమంలో సొసైటీ సబ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సొసైటీ ఫౌండర్ సత్తయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బువ్వ బండి కార్యక్రమమం ద్వారా సమతుల్య పౌష్టికాహారం అందివ్వడం ముఖ్య ఉద్దేశ్యమని సొసైటీ సభ్యులు తెలిపారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో పేదలకు బువ్వబండి ద్వారా మిల్లెట్ ఫుడ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో భిక్షాటన



**చేవెళ్ళ సెప్టెంబర్ 09 (నినాదం):**-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగరశాఖ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి సర్టిఫికెట్ ఎంతో అవసరం కానీ కళాశాలల చుట్టూ తిరుగుతూ ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు, ఓవైపు రాష్ట్రంలో రైతులకు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే విద్యార్థులకు స్కాలర్షిప్స్ రాక వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు,ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని మాయమాటలు చెప్పి ఇప్పుడు గద్దెక్కినంక విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు.ఇకనైనా విద్యార్థుల మీద మీ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ మరో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి హారిక,శ్రావణి మానస,హారిక, భరత్ శివ, ప్రణవ్ వివేకానంద,హరికృష్ణ,హరికృష్ణ ప్రశాంత్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ జయరాంతండా



**మహేశ్వరం సెప్టెంబర్ 9 ( నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా అప్పారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని జయరాంతండా సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడి గిరిజనులు నేటి తరానికి మార్గదర్శకులుగా నిలిచే జీవన విధానం పాటిస్తున్నారు. మద్యపానం, చెడు సహవాసం, గొడవలు, పంచాయితీలు లేవు. కుటుంబ సౌఖ్యం, పరస్పర గౌరవం, ఆధ్యాత్మికత, విద్యావంతమైన జీవనం -ఇదే ఈ తండా ప్రత్యేకత.
జయరాం ఆచరణ -తండా మార్పు
దాదాపు 200 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో స్థిరపడిన గిరిజనులు ఒక దశలో మద్యం సేవించడం, మాంసం తినడం వంటి అలవాట్లకు లోనయ్యారు. అప్పుడు తండాకు చెందిన జయరాం నాయక్ అనే ఆదర్శమూర్తి చెడు అలవాట్లపై ఆంక్షలు విధించి, అందరినీ నిజాయితీ జీవనానికి దారితీశారు. ఆయన బోధనలే ఈ తండాకు మూలస్తంభమయ్యాయి. ఆయన జ్ఞాపకార్థం గుడి నిర్మించి ప్రతిరోజూ పూజలు చేస్తున్నారు.

**పండుగల వైభవం**
జయరాంతండాలో ఉగాదినే ప్రధాన పండుగ. పండుగకు పదిరోజుల ముందే ఉపవాసాలు, పూజలు చేసి నియమ నిష్టలతో జరుపుకుంటారు. ప్రతి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అతిథులు వస్తే మాంసం వండినా, మద్యం మాత్రం వాడరు.

**విద్యావంతుల తండా**
ఈ తండాలో అందరూ విద్యావంతులే. ఇప్పటివరకు 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు, వందలాది మంది ఉన్నత విద్యావంతులు ఇక్కడి నుంచి వెలువడ్డారు. పోలీసు, టీచర్, డాక్టర్, ఇంజనీర్, వాణిజ్యవేత్తలుగా స్థిరపడ్డారు. కొందరు ఉన్నతాధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తండా పిల్లలను ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదివిస్తున్నారు.

**వ్యవసాయంలో ముందంజ**
జయరాంతండా రైతులు సంప్రదాయ పంటలతో పాటు కూరగాయల సాగులో మేటి. వృత్తిగా ఎక్కువమంది రైతులే ఉన్నా, ఆధునిక పద్ధతులను అనుసరించి వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్నారు.
పెద్దలకు గుడులు - సమాజానికి మార్గదర్శనం
తండాకు ఆదర్శంగా నిలిచిన పెద్దలకు గుడులు నిర్మించి ప్రతిరోజూ పూజలు చేస్తున్నారు. ఆ ఆచార వ్యవహారాలు నేటి తరం యువతకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

**జయరాంతండా వివరాలు**
జనాభా: 500
ఓటర్ల సంఖ్య: 350
ఇండ్ల సంఖ్య: 110 (అన్నీ ఆర్సీ కప్పులు, కొన్ని రెండంతస్తుల భవనాలు)
ప్రభుత్వ ఉద్యోగులు: 20
ఉన్నత విద్యావంతులు: 150కి పైగా
ప్రధాన వృత్తి: కూరగాయల సాగు
గిరిజన సమాజపు స్ఫూర్తి నిలయం
మద్యం-మాంసానికి దూరంగా ఉన్న శుభ్రత, విద్య, వ్యవసాయం, ఐక్యతలతో ఆదర్శంగా నిలుస్తోంది.

## ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్09(నినాదం):**
ప్రజా చైతన్యమే లక్ష్యంగా మహాకవి కాళోజీ నారాయణ రావు రచనలు సాహితీవేత్తగా సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్బంగా మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ప్రజాకవి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి అని అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావును యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఆర్ఎం కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు





**కల్వకుర్తి, సెప్టెంబర్ 09 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఎం కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం, కాళోజీ జయంతి వేడుకలను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ప్రిన్సిపాల్ సదానందం గౌడు మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ,ఇంగ్లీష్ వ్యామోహంలో పడి మాతృభాషను మరచిపోవద్దని అన్నారు. రఘువీరు లక్ష్మీకాంత్ కాళోజీ నారాయణరావు స్వాతంత్ర సమరయోధుడు,కవి ,రచయిత పద్మభూషణ్ అవార్డు గ్రహీత, తెలంగాణ భాషాభిమాని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమ నాయకుడు,నిజాం నిరంకుశ పరిపాలన వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించి జైలు శిక్షను అనుభవించిన గొప్ప నాయకుడని కొనియాడారు. తొలిదశ , మలిదశ తెలంగాణ ఉద్యమానికి చుక్కాని కాళోజీ అన్నారు. పుట్టుక నీది ,చావు నీది ,బతకతా తెలంగాణది అంటూ గర్జిస్తూ ప్రాంతేతరుడు మోసం చేస్తే తీరం దాకా తరిమి కొడదాం, ప్రాంతం వాడే మోసం చేస్తే ప్రాంతంలోనే పాతిపెడదాం అనే నినాదాలు ఇచ్చి తెలంగాణ ప్రజలు చైతన్యవంతం చేసిన గొప్ప కవి కాళోజీ అన్నారు. తెలుగు భాష పేరుతో తెలంగాణ భాషాభివృద్ధి కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని ప్రిన్సిపాల్ సదానందం గౌడు తెలిపారు.తదుపరి కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీనివాస్ ను ప్రిన్సిపాల్,అధ్యాపకులు,విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నేహా ఉన్నీసా, నవీన్ కుమార్,యాదయ్య, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, బాల్ రాజ్, రామకృష్ణ, శ్రీశైలం గౌడ్, హుస్సేన్ , ఉమేష్ కుమార్,శబనా, భాగ్యలక్ష్మి,,శరత్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ కుటుంబానికి ఆర్థిక సహాయం




**గుండాల, సెప్టెంబర్ 9 (నినాదం):** గుండాల మండలానికి చెందిన భానోత్ మోహన్ గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన వార్త తెలుసుకొని టీటీడబ్ల్యూఆర్ఎస్ గుండాల పూర్వ విద్యార్థులు, మోహన్ దశదినకర్మ మంగళవారం జరుగుతున్న నేపథ్యంలో మోహన్ కుటుంబాన్ని పరామర్శించి తమవంతుగా 25000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మాతో పాటు చదివిన మోహన్ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గడ్డం సతీష్, సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ నరేష్, రవీందర్, మంగిలాల్, అశోక్, సురేష్, మంగిలాల్, భిక్షపతి, రాము తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి జననమే పర్యావరణంతో ముడిపడి ఉంది

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మట్టి నుంచి లభించే పోషక పదార్థాల ద్వారానే అన్నీ జీవులు పోషింప బడుతున్నాయని, చిట్ట చివరకు అన్నీ జీవులు మట్టిలోనే లయమవుతున్నాయని అదే సృష్టి రహస్యం.. అదే పరబ్రహ్మతత్వమని, వినాయకుడి జననం కూడా ప్రకృతితో ముడిపడి ఉందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ మరియు ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక నిమార్జనం శోభ యాత్రలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోన్నత సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేసే మన భారత దేశంలో ప్రతి పండుగకు విశిష్ట స్థానం ఉందని అన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ నాయకులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి గణపతిని పూజిద్దాం



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణ హితం అయినా మట్టి గణపతులను పూజించి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం కాకుండా చూడాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కోరారు. మంగళవారం చందా నగర్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డులో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక నిమార్జనం శోభ యాత్రలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణంలో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన పర్యావరణాన్ని కాపాడుకుందామని, చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన స్వగృహం ప్రాంగణంలోనే నిమర్జనం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు కు ఆర్థిక సాయం



**మహేశ్వరం సెప్టెంబర్ 9( నినాదం న్యూస్):**
కల్వకుర్తి నియోజకవర్గం రాచుర్ గ్రామం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా గంగ దారి ఆంజనేయులు, ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ నుండి సిమెంట్ ఇప్పించడం జరిగింది, నిరుపేద కుటుంబానికి చెందిన ఆంజనేయులు, కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నగారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచుర్ మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తూర్పు అంజయ్య, మాజీ జెడ్పిటిసి నరసింహ గారు,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, వార్డు మెంబర్ నూకం కోటీశ్వర్, రవికుమార్, నరసింహ, వెంకటేష్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ అటెండర్ అదృశ్యం

### -పిఎస్లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు



**జవహర్ నగర్ సెప్టెంబర్ 9 (నినాదం):** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ ప్రైవేటు ఉద్యోగి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో సాయికుమార్ భార్య మానస కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. సాయికుమార్ (32) ప్రైవేట్ స్కూల్లో అటెండర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 8న సాయికుమార్ ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రులు

### -అధికారుల సహకారం అభినందనీయం
### -కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి





**జిన్నారం సెప్టెంబర్ 9 (నినాదం):**
బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిసేందుకు కృషి చేసిన మున్సిపల్ పోలీస్, విద్యుత్, వైద్య, పాత్రికేయ మిత్రులకు, ఎలక్ట్రానిక్ మీడియా, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి మున్సిపల్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండప ఏర్పాట్ల దగ్గర నుంచి గణపతి నిమజ్జనం కార్యక్రమం వరకు ఆయా శాఖల అధికారులు అందించిన సేవలను కొనియాడారు. కాగా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన చివరి రెండు రోజులు నిద్రహారాలు మాని అధికారులు, సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించడం ద్వారానే గణేష్ నవరాత్రులు పారిశ్రామిక వాడలో ప్రశాంతంగా ముగిశాయని సంతోషం వ్యక్తం చేశారు. సంయమనంతో ఆయా శాఖల అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులను సైతం ఆయన అభినందించారు.

## నంగునూరులో రికార్డు స్థాయిలో గణేష్ లడ్డూ వేలం



**సిద్దిపేట(నంగునూరు) నినాదం:** నంగునూరు మండల కేంద్రం లో గణేశుడి లడ్డూ వేలంపాట ఈ ఏడాది రికార్డు సృష్టించింది. లంబోదరుడి చేతిలో పూజలందుకున్న లడ్డును దక్కించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. పోటాపోటీలో చివరకు రూ.50 వేలు పలికింది. చక్రధర్ గౌడ్ యువసేన స్వామి లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్నారు. శ్రీరామ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 10 సెప్టెంబర్ 2025


## డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలు



**కాగజ్ నగర్ (నినాదం):** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సి పాల్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి ఆయన తన కవిత్వం ద్వారా సామాజిక అన్యాయాలపై నిరంకుశత్వానికి వ్యతిరేకంగా గల మేత్తారు ఆయన జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాషా దినముగా జరుపుకుంటున్నామని పాఠశాలల్లో కళాశాలలో ఆయన స్ఫూర్తితో భాషా చైతన్యం ప్రతిభను చాటి చెప్పారు కవిత్వ సాహిత్య కాలోజీ రచించినటువంటి కవితలను స్మరించుకుంటూ తెలంగాణ ప్రజల యాశా భాష పై లోతైన అవగాహన కలిగి ఉన్న కవి అన్నారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ కోఆర్డినేటర్ జనార్ధన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శారద వెంకటేష్ ముంజం రాజేశ్వర్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**ధర్మారం సెప్టెంబర్ 9 ( నినాదం) :** మండలంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుడిగాలి పర్యటన చేశాడు ముందుగా పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఈ సంవత్సరంలో బడిబాటలో శ్రమించి పాఠశాలలో నూతనంగా 50 మంది విద్యార్థులను కొత్తగా చేర్పించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. విద్యార్థులను తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హోంవర్క్ అలాగే మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించారు. గ్రంథాలయ పుస్తకాల నిర్వహణ తీరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో మరియు అంగన్వాడి కేంద్రాల్లో ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల 35వేల రూపాయలను మంజూరు చేశారు. అనంతరం మల్లాపూర్ గురుకుల పాఠశాలను మరియు బంజరు పల్లె పాఠశాలను ధర్మారం గెస్ట్ హౌస్ ను తాసిల్దార్ కార్యాలయాన్ని మండల అభివృద్ధి కార్యాలయాన్ని ధర్మారంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండలంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా పరిశీలించారు.

## తెలంగాణ భాషకు గుర్తింపుతెచ్చిన కాళోజి

### - ఎమ్మార్వో మధుకర్



**కాగజ్ నగర్ నినాదం :** కాళోజి జయంతిని భాషా దినోత్సవం గా పిలువబడతాయని ఆయన కవిత్వాన్ని సామాజిక స్పృహను స్మరించుకుంటూ తెలంగాణ భాషకు గుర్తింపు కాలోజి నారాయణరావు ప్రజల బాషా యాసాలో తానై అవగాహన కలిగి ఉన్న కవి అని ఆయన జయంతి సందర్భంగా కాగజ్ నగర్ ఎమ్మార్వో మధుకర్ అన్నారు అనంతరం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఆర్ ఐ జూనియర్ అసిస్టెంట్లు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



**కాగజ్ నగర్ నినాదం:** కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రతి మంగళ వారం సిర్పూర్ నియోజక వర్గంలోని ప్రజలందరికీ ఉచి తంగా కంటి పరీక్షలు నిర్వహిం చి అవసరమైతే ఉచితంగా ఆపరేషన్ చేపిస్తామని వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు ఉచితం కంటి పరీక్షలకు 30 మంది హాజరు కాగా వారిలో 16 మందికి శస్త్రచికిత్స అవసరమని డా. కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి సిబ్బంది పేషెంట్లు పాల్గొన్నారు

## గురువులే మార్గ నిర్దేశకులు



**నూతనకల్ సెప్టెంబర్ 9(నినాదం):** విద్యార్థులకు గురువులే మార్గ నిర్దేశకులని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే మంగళవారం మండల కేంద్రంలోని పారామెడికల్ కళాశాల ఆవరణంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బందు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యా యుల పాత్ర వెలకట్టలేనిదని వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి వహించి ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.సన్మాన గ్రహీతలు మల్లయ్య, సోమయ్య, వెంకన్న, ప్రభాకర్, యకయ్య ఉపాధ్యాయులకు మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రవీందర్,నారాయణరెడ్డి నాగుల్ మీర,సాబాది వెంకటరెడ్డి, యాకుబలి,హిమామలి ఉపాధ్యాయులు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియాను అందించాలి

### బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి




**కోదాడ, సెప్టెంబర్ 8(నినాదం):** రైతులకు యూరియాను సహకార సంఘాల ద్వారా సకాలంలో అందించాలని, బ్లాక్ మార్కెట్లో యురియాను ఎక్కువ ధరకు అమ్ముతున్న షాపులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల సీపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. గత కొన్ని రోజులుగా రైతులు యురియా కోసం హరిగోసపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతుల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అదేవిధంగా డిసెంబర్ 26 సిపిఐ ఆవిర్భావ వేడుకలు ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సెప్టెంబర్ 17 వారోత్సవాలలో భాగంగా 16వ తేదీ నాడు అనంతగిరి మండలంలో కార్యక్రమం నిర్వహించాలని 16వ తేదీ మధ్యాహ్నం సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్మరణ సభ కోదాడలో జరుగునున్నదని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎరసాని రవి, నాగబద్రం, డేగా వీరన్న, బత్తిని వీరబాబు, షేక్ మీరంబి , పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**మునుగోడు సెప్టెంబర్ 9 (నినాదం):** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట, వారోత్సవాలను ఈనెల 10 వ తారీకు బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ,పాలడుగు నాగర్జున, సిహెచ్ లక్ష్మినారాయణ లు ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం మునుగోడు నియోజకవర్గ స్థాయి స్టడీ సర్కిల్ నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగు తున్న, దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు,జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి, ప్రజలకు అండగా నిలబడ్డారని అన్నారు. ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, తెలిపారు. అలాగే వెట్టిచాగిరి రద్దు



చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు. ఇలాంటి మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని, విమర్శించారు. ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మోయిద్దీన్, సోయబుల్లా ఖాన్, షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో సాయుధ పోరాటంకు నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ చరిత్రను చెడిపేయాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టేనని అన్నారు. ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, మునుగోడు , మర్రిగూడ చండూర్ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , ఏర్పుల యాదయ్య, జెరిపోతుల ధనంజయ్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , వరికుప్పల ముత్యాలు , పగడాల కాంతయ్య , ముత్తిలింగం , కర్నాటి వెంకటేశం , కర్నాటి సుధాకర్ , వల్లూరి శ్రీశైలం, అచ్చిని శ్రీను , మాలిగా శివ , పర్సనగోని యాదగిరి , రామలింగ చారి , కొత్తపెల్లి నరసింహ , యాట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు.. ధర్నాకు దిగిన రైతులు





**కాగజ్ నగర్ నినాదం :** యూరియా కోసం కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా చేశారు యూరియా టోకెన్లు ఇచ్చి నెలలు గడుస్తున్న యూరియా ఇవ్వడం లేదని రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు రాకపోకలు అంతరాయం కలిగి భారీగా వాహనాల స్తంభించిపోయాయి ఉదయం నుండే రైతులు వ్యవసాయ సహకార సంఘం వద్దకు రాగా అప్పటికే కార్యాలయం తెరవకపోవడం ఆగ్రహానికి గురైన రైతులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు యూరియా లోడ్ వచ్చినా కూడా సరఫరా చేయడం లేదని వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర నుండి స్పష్టమైన హామీ వచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని స్పష్టం చేశారు అనంతరం కాగజ్ నగర్ డిఎస్పి వహీదుద్దీన్ అక్కడికి చేరుకొని రైతులకు నచ్చచెప్పి మాట్లాడి పంపించడం జరిగింది.

## చేతకాకపోతే రాజీనామా చెయ్.. ఎమ్మెల్యే పై ఆర్ఎస్పి ఫైర్

**కాగజ్ నగర్ నినాదం :** గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల ఒక గర్భవతి మహిళకు సకాలంలో వైద్య సహాయం అందక మరణించిన సంఘటనపై కాల్చి వేసిందనిస్థానిక బీజేపీ ఎమ్మెల్యే హరీష్ ఇక్కడి ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన పాపానికి వారు అనుభవించాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రవీణ్ కుమార్ అన్నారు రోడ్డు నిర్మాణానికి అవసరమైన అటవీ శాఖ అనుమతులు కేంద్రంతో మాట్లాడి ఎందుకు చేయడం లేదని సంబంధిత అధికారుల దగ్గర నుండి అనుమతులు తీసుకురావడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. గతంలో పోలీసులు రోడ్డు మరమ్మతులు చేపట్టినప్పుడు, వారిని బదిలీ చేయించి, గత పాలకులు రాజకీయ కుట్రలు చేశారని ఆరోపించారు. అయినప్పటికీ, 5,000 జనాభా కలిగిన ఈ గిరిజన గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించలేకపోవడం దురదృష్టకరమని ప్రవీణ్ కుమార్ అన్నారు. అదిలాబాద్ పార్లమెంట్ సభ్యుని గెలిపిస్తే రెండు జోడు ఎద్దులుగా పనిచేస్తామని నియోజకవర్గానికి నిధులను వరదల్లా పారిస్తామని అన్నారు మరి ఇప్పుడు ఇక్కడ స్థానికంగా గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి లేకపోవడం గర్భిణీ స్త్రీలు సరైన వైద్యం అందాక మరణించడం జరుగుతుంది. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి ఇటువంటి గ్రామాలకు రవాణా సౌకర్యం



కల్పించని ఎడల మీరు మీ ఎమ్మెల్యే పదవి నుండి తప్పుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు

## టిఎస్ఎస్ కళాకారుల సంఘం కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ (నినాదం):** తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి వై సంపత్ కుమార్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా గుడిసెల బాపు,గౌరవ అధ్యక్షుడిగా మోహన్ నాయక్,ఉపాధ్యక్షురాలుగా వెన్నెల, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం,కోశాధికారిగా సోమశేఖర్,సహాయ కార్యదర్శిగా శిరీషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.



## చౌటుప్పల్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**మునుగోడు సెప్టెంబర్ 9 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం. చౌటుప్పల్ మండల పరిధిలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం ఆసరగా అందజేస్తున్న పింఛన్లు (ఐరిస్) కంటి గుర్తింపు సరిగా రావడం లేదు అనే కారణం చూపుతూ, రెండు మూడు నెలలకు ఒకసారి కూడా పింఛన్లు ఇవ్వడం లేదు తద్వారా వృద్ధులు పెన్షన్ దారులు అందరూ ఆర్థికంగా చాలా అవస్థలు పడుతున్నారు దయచేసి ఎంపీడీవో చొరవ తీసుకొని పెన్షన్ దారుల కుటుంబ సభ్యుల యొక్క సంతకం తీసుకొని వారికి పెన్షన్ అందజేసి వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతు, మునుగోడు నియోజకవర్గం. చౌటుప్పల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు. గిర్కటి నిరంజన్ ఆధ్వర్యంలో, మండలం లోని అఖిలపక్ష రాజకీయ నాయకులు బిజెపి అధ్యక్షులు కైరం కొండ అశోక్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, బి ఎస్ పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, నాయకులు ఢిల్లీ మాధవ రెడ్డి, చిన్నం బాలరాజు,



కత్తుల పరమేష్, జింకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన వాల్‌పోస్టర్స్ ఆవిష్కరించిన చైర్మన్స్

**మునుగోడు సెప్టెంబర్ 9 (నినాదం):** హైదరాబాదులో అక్టోబర్ 10 నుండి 13,వ తేదీ వరకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల ప్రదర్శనకు సంబంధించి వాల్ పోస్టర్స్ మంగళవారం, మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల పరిధిలోని జరిగిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సమావేశంలో,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గున్న రాజేందర్ రెడ్డి పాల్గొని,పోస్టర్స్ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రపంచంలోనే,మొట్టమొదటిసారిగా లక్ష విగ్రహాల ప్రదర్శన ఉంటుందని దీన్ని విజయవంతం చేయాలని కోరారు. చౌటుప్పల్ మండలం గాంధీ గ్లోబల్ అధ్యక్షురాలు, శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, కేవీపీ కృష్ణారావు, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, ముటుకులోజు నీరజ, వనం మమత, సువర్ణ, నిమ్మల అండాలు, పోలోజు జయశ్రీ,



విశ్వనాధుల ఝాన్సీ, అనూష, రమాదేవి, సింగిరెడ్డి రజిత పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**మల్హర్ సెప్టెంబర్ 09 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్ర తాడిచెర్ల లో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం మల్హర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం,లో ఘనంగా కార్యక్రమం నిర్వయించారు, ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజి నారాయణ



రావు,అయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.కాళోజి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానుభావులు. ఆయన రచనలు, ఆలోచనలు సామాజిక చైతన్యానికి దారితీశాయి. ఈ సందర్భంగా ప్రసంగించిన అధికారులు, ఎంపీడీవో రామ్మూర్తి, సిబ్బంది కాళోజి గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.

## మంత్రి వెంకటరెడ్డి హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### - పెంబల్ల జానయ్య బిజెపి మండల అధ్యక్షులు



**మునుగోడు సెప్టెంబర్ 9 (నినాదం):** మునుగోడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈనెల వినాయకుల నిమజ్జనం రోజున రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో , వినాయక విగ్రహ మండపం దగ్గర పూజలో పాల్గొని ముస్లింలను క్రైస్తవులను పొగుడుతు వారు ఈ వినాయక మండపాలలో పూజలు చేస్తున్నట్టు వారి నుంచి హిందువులను అవమానపరిచే విధంగా వ్యవహరించాడని, అందుకే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ చెప్పాలని లేదా చర్చిలలో, మసీదులలో పాల్గొని హిందువుల పూజల గురించి వారికి వర్ణించాలని, లేనిచో హిందువులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున, మునుగోడు మండలం పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య, సీనియర్ నాయకులు నీరుడు రాజారామ్, మండల మండల ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, కొత్త శంకర్, చేల్లేటి బ్రహ్మచారి, మండల కార్యదర్శి దాం విష్ణు, సీనియర్ నాయకులు నాతి నరసింహ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి స్వామి ఓడిగా, ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్, మండల నాయకులు పెరమళ్ళ శ్రీరామ్, పోలే వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చ మండల నాయకులు బొజ్జ రాములు, మండల నాయకులు బోయపల్లి రవి, పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఎంవిఐలకు క్షేత్రస్థాయిలో శిక్షణ



**మిర్యాలగూడ సెప్టెంబర్ 9(నినాదం):** పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించే ముందు జిల్లాకు అనుభవం కోసం కేటాయించిన 16 మంది ట్రైనీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లలో మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పరిధిలో నలుగురు శిక్షణ పొంది ఉన్న పి. ప్రసాద్ మురళి, టీ. సతీష్ కుమార్, ఎస్. శ్రీకాంత్, ఎం. రాఘవ్ లు మిర్యాలగూడ ఎంవిఐ ఎల్. వీరాస్వామి వద్ద తమ పరిధిలో చేస్తున్న పనులు, కార్యాలయం పనులు, క్షేత్ర స్థాయిలో చేయాల్సిన పనులు ట్రైనీలకు వివరించారు. ప్రసాద్ మిర్యాలగూడ మండలం హట్యతండాలో గ్రామపంచాయతి కార్యదర్శిగా పని ఎంవీఐ పరీక్షల్లో ర్యాంకు సాధించి ఎంవిఐ ఉద్యోగం సాధించారు. అదేవిధంగా సతీష్ కుమార్ దక్షిణ మధ్య రైల్వేస్ ఉద్యోగం వదులుకుని ఎంవిఐ అయ్యారు. శ్రీకాంత్ టీ జెన్కోలో ఎఇ ఉద్యోగం వదిలి ఎంవిఐ అయ్యారు. రాఘవ్ సాఫ్ట్ వేర్ జాబ్ వదిలి ఎంవిఐ అయ్యారు.

## గిరిజనులపై దాడిని ఉపేక్షించేది లేదు

### -లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రామ్మూర్తి నాయక్



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 09(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ పంచాయతీకి చెందిన గండి రమేష్ తండ్రి గండి బాబు లక్ష్మ తండ గ్రామానికి చెందిన బానోత్ మనోజ్ ను ఇంటికి పిలిపించుకొని లంబాడి లంజకొడకా అని తీవ్ర పదజాలంతో దూషించి పలుమార్లు దాడి చేసినట్లు మనోజ్ ఎల్ హెచ్ పి నాయకులకు తన గోడును వినిపించుకున్నారు.గిరిజనుల పట్ల వివేక్ష చూపిస్తూ తీవ్ర దుర్భాషలాడిన గండి రమేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ ( లంబాడి హక్కుల పోరాట సమితి) మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రామ్మూర్తి నాయక్, సుధాకర్ నాయక్ డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేద్దాం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 09 (నినాదం) :** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ కు నిపుణులైన యశోద ఆసుపత్రికి సంబంధించిన వైద్యులచే నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని టీయూడబ్ల్యూజే ఐజేయు కల్వకుర్తి డివిజన్ ఉపాధ్యక్షులు సల్వాది శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శిబిరంలో బిపి, షుగర్,మోకాళ్ళ నొప్పులు, గుండె తదితర ఆరోగ్య పరీక్షలను జర్నలిస్టు కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.డివిజన్ పరిధిలోని కల్వకుర్తి,వెల్దండ, చారకొండ, ఊరుకొండ,వంగూర్ మండలకు చెందిన జర్నలిస్టులతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ, యూనియన్లకు అతీతంగా మనతో పాటు మన కుటుంబ సభ్యులందరినీ జిల్లా కేంద్రానికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకుందాం అన్నారు.